







# అమరావతి

## ప్రజా రాజధాని

విభజన తరువాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలంతా తమకు జరిగిన మోసానికి ఉక్కిరిబిక్కిరవుతుంటే, సాక్షాత్తూ ఆ దేవతల రాజధాని అమరావతే తమ రాజధానిగా రాబోతుందని తెలుసుకొని ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు. రాజధానినందించిన చంద్రబాబు నాయుడు గారిని అక్కున చేర్చుకున్నారు. నవ్యాంధ్రప్రదేశ్ రాజధానిగా తొలి బీజం పడ్డప్పటి నుండి అమరావతి ప్రజారాజధానిగానే కొనియాడబడింది. ప్రతీ ఒక్కరికీ, ప్రాంతానికీ సమానమైన సదావకాశాలను కల్పిస్తూ, కేవలం రాజధాని ప్రాంతమే కాక, రాష్ట్రానికి ఆర్ధిక బలాన్ని చేకూర్చే దిశగా అన్ని జిల్లాల్లోనూ పరిశ్రమలు, కంపెనీలను ఏర్పాటు చేయడం జరిగింది.





## దేవ దేవతల మహానగరం - ప్రాముఖ్యత

- మహాశివుడి నుండి బుద్ధుడి వరకు దేవతలంటివారు తమ పాదాలను మోపిన ఈ భూమి మన రాష్ట్రానికి శుభ మంగళం, సూచికం. అమరావతి అను పేరు పురాణాలనుండి తీసుకొనబడినది.
- పవిత్రమైన కృష్ణా నదిపై ఉంటూ పురాతన భారతదేశంలో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగిన బుద్ధుని స్మారక మందిరానికి నిలయం మన అమరావతీ నగరం.
- ఈ నదీతీరాన ఎందరో దేవతలు మహాశివునికై తపస్సు చేశారు. ఆ మహాయజ్ఞం తలపెట్టిన ప్రాంతమే మన అమరావతి.
- మన దగ్గర ఉన్నట్లే అమరావతికి చెందిన కళాఖండాలు లండన్‌లోని బ్రిటిష్ మ్యూజియంలో నెలకొల్పబడ్డాయి.
- అంతే కాక, శాతవాహన వంశ పాలనలో రాజ్య రాజధాని మన అమరావతే!
- తన చరిత్రలో మూలాలతో, అమరావతీ నగరం పురాతన మరియు ఆధునిక యుగాల మధ్య వారధిగా నిలుస్తూ, మన ఘన తెలుగు చరిత్రను, రేపటి బంగారు భవిష్యత్తుకై నేటి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ముందుకు తీసుకువెళ్ళగలిగిన ఏకైక రాజధాని మన అమరావతి.

## ఇది ప్రజా తీర్పు

- రాజధాని నిర్ణయం తుగ్లఖ్ లా నాలుగు గోడల మధ్య తీసుకున్నది కాదు. అన్ని రంగాల నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేసి, రాష్ట్ర సామాజిక, భౌగోళ, ఆర్థిక పరిస్థితులను పరిశీలించి, ముఖ్యంగా ప్రజాభిప్రాయం సేకరించి గుంటూరు ప్రాంతం రాజధానికి అన్ని విధాలా సరిపోతుందని తెలుసుకున్న పిమ్మట తీసుకున్న నిర్ణయం.
- సం.1953 లో రాయలసీమ మరియు కోస్తా ప్రాంతాల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు కూడా అప్పటి వాంచూ కమిటీ సమర్పించిన నివేదికలో కూడా విజయవాడ మరియు గుంటూరు మధ్య ప్రాంతం రాజధానికి సరైనదని పేర్కొన్నారు.
- మరి నేడు రాష్ట్ర ప్రజలు ఇటుకా-ఇటుకా తమ ప్రియతమ రాజధానికి దానమిచ్చారు. 29 గ్రామాల నుండి 26,839 మంది రైతు కుటుంబాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏకంగా 33,000 వేల ఎకరాలను రాజధాని నిర్మాణానికి సమర్పించారు.
- గ్రీన్ ఫీల్డ్ అడ్మినిస్ట్రేటివ్ కాపిటల్ గా అభివృద్ధి చేయబడిన అమరావతి, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన అవకాశాలను అందించగలదు.

## ప్రాపత్య రాజధాని

- రాష్ట్రానికి నడిబొడ్డున ఉంటూ, 33 వేల ఎకరాల స్థలం కలిగిన ఏకైక ప్రాంతం అమరావతి. విశాఖకు 350, కడపకు 370, నెల్లూరుకు 270, అనంతపురానికి 450 కిలోమీటర్ల సమాన దూరంలో; కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం, ఓడరేవు వంటి పోర్టులకు సులభ దూరంలో; విజయవాడ, గుంటూరు వంటి ప్రధాన రైల్వే జంక్షన్ లకు దగ్గరగా ఉంది మన ప్రజా రాజధాని అమరావతి.

## వికేంద్రీకృత అభివృద్ధికి కేంద్రబిందువు

- సంక్షేమం ముసుగులో అప్పటికే కిందటి నాయకులు ఇష్టం వచ్చినట్టు సొమ్మును అడ్డదారి మళ్లించగా, అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ గొప్ప స్థానానికి ఎదగాలంటే అభివృద్ధికి వికేంద్రీకరణే మార్గమని సూచించి, అభివృద్ధికి కేంద్రబిందువుగా అమరావతి ఉంటూ మిగతా అన్ని జిల్లాలను సైతం సరిసమానంగా అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకుంది చంద్రబాబు ప్రభుత్వం.
- మూడు రాజధానులు అంటూ గొప్ప పలుకులు ఎవరైనా పలుకుతారు, కానీ అది అమరావతికంటే మూడింతల ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది అని, అది వైఫల్యభరితమైన ఆలోచన అని తెలుసుకొని, అప్పటికే అప్పుల్లో కూరుకుపోయిన మన రాష్ట్రం ఆ ఖర్చును భరించలేదని గ్రహించి ముందుకు సాగడమే అసలు సిసలైన అడ్మినిస్ట్రేషన్.
- పెట్టుబడులను ఆకర్షించడానికి ఆనాటి ప్రభుత్వం ఎన్నో పాలసీలను ప్రవేశపెట్టింది. పెట్టుబడులను సులభతరం చేయడం కోసం సింగిల్-విండో క్లియరెన్స్ పాలసీని 2002 లో దేశంలోనే తొలిసారిగా పరిచయం చేసింది చంద్రబాబు గారు!
- 21 రోజుల్లో పరిశ్రమలకు ఆమోదాలు ఇచ్చేటందుకు సింగిల్ డెస్క్ పోర్టల్ ను ప్రవేశ పెట్టారు. విశాఖపట్నంలో 3 పార్ట్నర్షిప్ సమ్మిట్ లను నిర్వహించి 32 లక్షల కొత్త ఉద్యోగాల కల్పనకు శ్రీకారం చుట్టారు.
- సం.2014 -2018 మధ్య, 3.3 లక్షల మందికి నిబద్ధత కలిగిన ఉపాధిని కల్పిస్తూ 14,292 కోట్ల రూపాయల పెట్టుబడితో 30,349 ఎంఎస్ఎంఇ యూనిట్లు రాష్ట్రంలో స్థాపించబడ్డాయి.

- ఏ ప్రాంతాన్నీ వదలకుండా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో Automobiles, IT & Electronics, Pharmaceuticals, Textiles, Tourism, మరియు Food Processing వంటి అన్ని ప్రధాన రంగాల్లో పెట్టుబడిదారులను వెతికి పట్టుకుని, కొన్ని వేల కోట్ల పెట్టుబడులను మన ఆంధ్రప్రదేశ్ కు తీసుకు రావటం జరిగింది.
- ఈ పాలసీల ఫలితంగా సం.2014-2018 ల మధ్య ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వృద్ధి రేటు 10.52% కి పెరిగింది. అప్పటి భారతదేశ వృద్ధి రేటు 7.3% మాత్రమే.

# రైతే రాజు అన్న నినాదానికి నిర్వచనం

- కృష్ణా నది ఒడ్డున ఉన్న ప్రతీ ఎకరానికి లేదా 4,840 చదరపు గజాల తడి వ్యవసాయ భూమికి గానూ వెయ్యి చదరపు అడుగుల రెసిడెన్షియల్ స్థలం మరియు 450 చదరపు గజాల కమర్షియల్ స్థలం ఇవ్వడం జరుగుతుందని, పొడి వ్యవసాయ భూమి అయితే కమర్షియల్ స్థలాన్ని 250 చదరపు అడుగులకి కుదించి ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం నిబంధనలను విడుదల చేయగా గుంటూరు, కృష్ణా జిల్లా ప్రాంతాల్లోని 29 గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 33 వేల ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా ప్రభుత్వానికి అందజేశారు.

  అదనంగా, తడి వ్యవసాయ భూములకు ఎకరానికి రూ.50 వేలు, పొడి భూమి ఎకరానికి రూ.30 వేలు చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఏటా 10% పెరుగుదలతో ఈ రుసుము, పూలింగ్ పథకంలో ప్రవేశించిన తేదీ నుండి పదేళ్లపాటు కొనసాగించబడుతుందని నిర్ణయించబడింది. ఈ ప్రయోజనాలను పొందటానికి, రైతులు పట్టాల రూపంలో యాజమాన్య పత్రాలను చూపించాలి.

- ఇంతే కాక, భూయాజమాన్యం లేక ఇక్కడి నుండి నిరాసరితులైన కుటుంబాలకు పదేళ్ల పాటు పరిహారంగా నెలకు రూ.2,500 చెల్లిస్తామని ప్రభుత్వం ప్రకటించింది.
- రాజధాని ప్రాంతం కోసం చేపట్టిన ఈ ల్యాండ్ పూలింగ్ భారతదేశంలోనే అతి పెద్దదిగా నిలిచి, రైతులు చేసిన సత్కార్యానికి గానూ దేశ ప్రజలంతా మన్ననలను కురిపించారు. అమరావతి భాగ్యనగర చరిత్రలో ఇది ఒక మైలు రాయిగా ఎప్పటికీ నిలిచిపోతుందని జేజేలు పలికారు.

# స్వీయ రాజస్వ[ఫైనాన్సింగ్] రాజధాని

- సెల్ఫ్-ఫైనాన్సింగ్ కింద బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బిఎస్ఇ) లో జాబితా చేయబడిన అమరావతి బాండ్ల నుండి 2 వేల కోట్లు సేకరించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నది ప్రభుత్వం. అయితే, అనూహ్యంగా ఇందుకు 1.53 రెట్ల ఫైనాన్సింగ్ లభించింది.
- పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్ ద్వారా 130 సంస్థలతో కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం 60,000 మందికి కొత్త ఉద్యోగాలు రానున్నాయి.
- ఇన్నోవేటివ్ పార్ట్నర్షిప్ మోడల్ ద్వారా ప్రభుత్వమే రైతులతో చేతులు కలిపి పది తరాల వారు గుర్తుంచుకునేలా రాజధానికోసం భూములను సమకూర్చుకుంది.
- 25 మే 2019 నాటికి రాష్ట్ర ప్రభుత్వం రాజధాని ప్రాంతం అభివృద్ధికై ఎనిమిది వేల నాలుగు వందల నలభై ఐదు కోట్ల రూపాయలను వెచ్చించింది.
- దశాబ్ద కాలంలో 3.5 మిలియన్ జనాభాతో, 1.5 మిలియన్ ఉపాధి కల్పనతో నేటి కాలాని కంటే ఎంతో ఆధునికంగా భవిష్య నగరాలకు ఆదర్శంగా నిలవబోతోంది మన అమరావతి. అటువంటి గొప్ప రాజధానిని మన చేతులారా దూరం చేసుకుందామంటారా?

# భవిష్యత్ తరాలకు ఆదర్శ రాజధాని

- సుస్థిరత, సమాచార మరియు సాంకేతిక పరిజ్ఞానం, ఆవిష్కరణ, వ్యూహాత్మక వృద్ధి, నాణ్యత మరియు భద్రతపై దృష్టి సారించి, అమరావతి నివాసితులకు అనేక రకాల ఆర్థిక మరియు స్థిరమైన అవకాశాలను సృష్టించనుంది.
- అమరావతి హైటెక్ మరియు నాలెడ్జ్ బేస్డ్ ఉద్యోగాలతో ప్రపంచ ఆర్థికాభివృద్ధికి కొత్త అంతర్జాతీయ బెంచ్ మార్కును నిర్దేశించనుంది.
- అమరావతి రాజధానిగా మన నవ్యాంధ్రప్రదేశ్ ప్రపంచ పటంపై దేదీప్యమానంగా వెలగబోతోంది. ఏ ఒక్కరి రాజకీయ స్వలాభాలకు ఒగ్గకుండా ఇటువంటి అంతర్జాతీయ రాజధానికి కాపాడుకోవడం మనందరి బాధ్యత!



అమరావతి
ప్రజా రాజధాని